ChimataMusic.com

## ఏ వూరు? ఏ వాడ? అందగాడ..

**చిత్రం: హేమాహేమీలు (1979)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: రమేష్ నాయుడు**

---

**పల్లవి:**

ఏ వూరు? మీదేవూరు??

ఏ వూరు? ఏ వాడ? అందగాడ..

మా ఊరు వచ్చావు సందకాడ!!

ఆకాశంలో వున్న చందమామని..

నీకోసం దిగివచ్చిన మేనమామని..

ఆకాశంలో వున్న చందమామని..

నీకోసం దిగివచ్చిన మేనమామని..

వరస కలుపుకుందామా?? సరసమాడుకుందామా??

ఏ వూరు? మీదేవూరు??

ఏ వూరు? ఏ వాడ? అందగాడ..

మా ఊరు వచ్చావు సందకాడ!!

లులులు లులులు  లులులు..
లులులు లులులులు లులుల్లు..
హా.. హా.. హే.. హే
లులులు

**చరణం 1:**

నీలి మబ్బు కోక చుడతా.. తోక చుక్క రైక పెడతా..
నీలి మబ్బు కోక చుడతా.. తోక చుక్క రైక పెడతా..
నావేన చంద్రహారం నీకు చేయిస్తా..

ఏమిస్తావూ?? నన్నేం చేస్తావు??

మీ ఊళ్ళో చుక్కలు దులిపి.. మా ఊళ్ళో గుక్కలు కలిపి
మీ ఊళ్ళో చుక్కలు దులిపి.. మా ఊళ్ళో గుక్కలు కలిపి
ప్రేమిస్తే నీకొకటిస్తా.. ముద్దొస్తే ముద్దర వేస్తా
పడుచందం పందిరి వేస్తా.. పందిట్లో విందులు చేస్తా..
పడుచందం పందిరి వేస్తా.. పందిట్లో విందులు చేస్తా..

ఏ వూరు? మీదేవూరు??
ఏ వూరు? ఏ వాడ? అందగాడ..
మా ఊరు వచ్చావు సందకాడ!!

లులులు లులులు  లులులు..
లులులు లులులులు లులుల్లు..
హా.. హా.. హే.. హే
లులులు

**చరణం 2:**

మల్లెలతో అల్లరి పెడత.. వెన్నెలతో ఆవిరి పడతా

మల్లెలతో అల్లరి పెడత.. వెన్నెలతో ఆవిరి పడతా

అందాల అగ్రహారం నీకు రాసిస్తా!!

ఏం చేస్తావూ?? హుహుహూహు.. నన్నేం చేస్తావు??

నింగిలాగ నేలకు వొంగి.. నిండులాగ మబ్బుల దాగి..

నింగిలాగ నేలకు వొంగి.. నిండులాగ మబ్బుల దాగి..

మెరిపిస్తే ఉరుమై వస్తా.. జరిగిస్తే పిడుగైపోతా..

వరదొస్తే వంతెన వేస్తా.. సరదాగ సంకెల వేస్తా..

వరదొస్తే వంతెన వేస్తా.. సరదాగ సంకెల వేస్తా..

ఏ వూరు? మీదేవూరు??

ఏ వూరు? ఏ వాడ? అందగాడ..

మా ఊరు వచ్చావు సందకాడ!!

లులులు లులులు  లులులు..

లులులు లులులులు లులుల్లు..

హా.. హా.. హే.. హే

లులులు